హైదరాబాద్ వార్త

# ఈసారైనా.. నెరవేరేనా?

## కేంద్ర బడ్జెట్‌పై భాగ్యనగరం ఆశలు



హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: ఈసారైనా భాగ్యనగరంపై నిర్మలమ్మ కరుణ చూపుతారా ? గత బడ్జెట్‌లో రాష్ట్రంతోపాటు గ్రేటర్‌కు నిరాశే మిగిల్చిన కేంద్రం .. ఈఏడాదైనా నిధులు కేటాయిస్తుందా.. అని గ్రేటర్ వాసులు చర్చించుకుంటున్నారు. మురుగునీటి శుద్ధి ,వరదనాలాల అభివృద్ధి, ప్రజా రవాణా పట్టాలెక్కించే మెట్రో ఎంఎంటిఎస్, వాహనాలను పరుగులు తీయించే ఫ్లైఓవర్లు, అకాశమార్గాల వంటి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. వీటిని జిహెచ్ఎంసి ,హెచ్ఎండిఏ వంటి సంస్థలు ముందుకుతీసుకెళ్తున్నాయి. ప్రస్తుతం ఆర్థికంగా ఆయా సంస్థలు ఇబ్బందిపడుతున్నాయి. నిధుల కొరత వెంటాడుతుంది. భూముల వేలం ఇతరత్రా చర్యలతో హెచ్ఎండీఏకు కొంత మేర నిధులు సమకూరినా.. నిర్వర్తించాల్సిన పనులు వ్యయం దానికి చాలా రెట్లు ఎక్కువగా ఉంది. గడ్డు పరిస్థితుల నుంచి మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులు గట్టెక్కాలంటే కేంద్రం చేయూతనివాల్సిందే అనే మాట వినిపిస్తుంది. బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో చేయూత లభిస్తుందని నగరం ఆశగా చూస్తుంది.

**జిహెచ్ఎంసి పనులకు కోరిన నిధులు..** ఎస్ఎన్‌డిపికి గతంలో అడిగినప్పటికీ ఇవ్వలేదని కనీసం ఈసారైనా 240కోట్లు కేటాయించాలని అలాగే పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుక స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు రూ.400 కోట్లు కేటాయించాలని కోరారు. ఎస్సాఆర్‌డిపి రెండో దశకు మొత్తం 14000 కోట్లు ఖర్చు కానుండా, అందులో పదిశాతం రూ.1400 కోట్లు, ఎలివేటెడ్ కారిడార్లు, స్కైవేలుకు ఖర్చు కానున్న రూ.9వేలకోట్లులో పదిశాతం 900 కోట్లు ఇవ్వాలని కోరింది. నగరంలో ఇంకా ఎన్నో లింక్‌రోడ్‌ల ప్రతిపాదనలున్నాయి. కొత్తగా 104 లింక్‌రోడ్లకు రూ.2400 కోట్లు వ్యయం కానుండగా అందులో మూడోవంతు నిధులు 800కోట్లు. మూడోవిడత బాండ్లకు రావాల్సిన ప్రోత్సాహకాలు, ఇతరత్రా దాదాపు రూ.4వేలకోట్లు వరకు రావాల్సి ఉంది.

**మెట్రో రెండోదశకు 8,453కోట్లు ప్రతిపాదన..** మెట్రోరైల్ బడ్జెట్ రూ.8453 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. మొదటిదశలో సర్దుబాటు వ్యయం 252కోట్లు ఇవ్వాలని కోరింది. రెండో దశలోని మూడు మార్గాల్లో ఒక మార్గం రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాయశ్రయం వరకు 31.కి.మీ మార్గం నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వమే భరించాలని నిర్ణయించి శంకుస్థాపన చేసింది. మిగిలిన రెండు మార్గాలకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. బిహెచ్ఈఎల్ నుంచి కొండాపూర్ మీదుగా లక్డీకాపూల్ వరకు 26కి.మీ, నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు 5కి.మీ మార్గం.. మొత్తం 31కి.మీకు రూ.8,453కోట్లు అవుతుందని అంచనా వేసి ప్రతిపాదనలు పంపారు.

**జలమండలికి పంపిన ప్రతిపాదనలు..** రానున్న బడ్జెట్‌లో జలమండలికి ప్రభుత్వం ముందు భారీ ప్రతిపాధనలు పెట్టింది. నీటి సరఫరా ..మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి, కొత్త ప్రాంతాల్లో వివిధ పనుల విస్తరణ, గతంలో చేసిన అభివృద్ధి పనులకు చేసిన అప్పుల చెల్లింపు మొత్తం రూ.5,970 కోట్లు ప్రతిపాదనలు పెట్టింది. గోదావరి, కృష్ణా ప్రాజెక్టు మూడు దశలకోసం చేసిన అప్పుల అసలు చెల్లింపు, వార్షిక వడ్డీకి రూ.700కోట్లు ఇవ్వాలని కోరారు. అలాగే సుంకిశాల ప్రాజెక్టు పనులకు రూ.1400కోట్లు వరకు ప్రతిపాదనలు పంపారు. మురుగు శుద్ధి కేంద్రాల పనులకు మరో రూ.1400కోట్లు, తాగునీటి రిజర్వాయర్లకు రూ.1200కోట్లు ..ఫేజ్1లో జరిగిన పనుల చెల్లింపునకు రూ.170కోట్లు అంచనా వేశారు. పాతబస్తీ జోన్ 3లో మురుగునీటి వ్యవస్థ బలోపేతానికి రూ.300కోట్లు నిధులు ప్రతిపాదించారు. ఇవి కాకుండా పలు అభివృద్ధిపనుల మరో రూ.800కోట్లతో అంచనాలు రూపొందించారు.

# నగరంలో ఆగని మల్టీప్లెక్స్‌ల దోపిడీ

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
- తినుబండారులకు అడ్డగోలు రేట్లు
- పట్టించుకోని తూనికలు కొలతల అధికారులు



హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: అది హైదరాబాద్ దిల్‌షుఖ్ నగర్‌లో పేరుమోసిన మల్టీప్లెక్స్ థియేటర్. రూ.30 విక్రయించాల్సిన 90గ్రాముల పాప్‌కార్న్ ప్యాకెట్‌ను 310 రూ.లకు విక్రయిస్తున్నారు. రూ.20కి విక్రయించాల్సిన రెండు సమోసాలను ఏకంగా రూ.100కు విక్రయిస్తున్నారు. బేకరీల్లో రూ.10లభించే ఎగ్‌పఫ్‌ను ఏకంగా130కు విక్రయిస్తున్నారు. ఇదే కాదు నగరవ్యాప్తంగా మల్టీప్లెక్సుల్లో మునిపడి మాదిరిగానే తినుబండారాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడంతో ప్రేక్షకుల్లో నిరాశ తప్పడం లేదు. 2018 ఆగస్టు 1వ తేదీనుంచి ప్రభుత్వం థియేటర్లు,మల్టీప్లెక్స్‌ల్లో కూల్‌డ్రింక్,పాప్‌కార్న్ సమోసా,ఐస్‌క్రీం,నీళ్లబాటిల్ వంటి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొన్నిరోజులపాటు థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో కొన్నిరోజులపాటు మార్పు వచ్చింది. కానీ ఇప్పుడు ఆ నిబంధనులను మల్టీప్లెక్స్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. సెలవురోజుల్లో, తీరిక సమయాల్లో, స్నేహితులతో గానీ, కుటుంబ సభ్యులతో గానీ వినోదం కోసం కాసేపు సినిమా చూద్దామని థియేటర్‌కు వెళ్ళేవారికి లోపల తినుబండారాల ధరలు చూస్తే ప్రేక్షకుడి అహ్లాదం, ఆనందాన్ని ఆవిరిచేస్తున్నాయి. పట్టించునే వారు లేకపోడంతో థియేటర్, మల్టీప్లెక్స్‌ల యజమానులు ఇష్టారాజ్యంగా తినుంబండారాలను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని తినుబండారాలకు ధరలను కూడా వారే నిర్ణయించుకుంటున్నారు. నగరంలో సుమారు 120కిపైగా థియేటర్లు మల్టీప్లెక్స్‌లు ఉన్నాయి. సినిమా చూస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉన్న ప్రేక్షకులకు విరామ సమయంలో తినిబండారాల ధరలు చూస్తే ముచ్చెమటలు పడుతున్నాయి.విరామ సయంలో కుటుంబ సభ్యులకు ఏదైనా తినిపిద్దామనుకుంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. బయట ఉన్న ధరలతో పోలిస్తే థియేటర్ల లోపల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.టికెట్టు ధర కంటే తినుబండారాల ధరలు అధికంగా ఉండటం ప్రేక్షకుడు జీర్ణించుకోలేకపోతున్నారు.

**అంతా మాఇష్టం..** ఏదైనా వస్తువు కానీ తినుబండారాలు కానీ తయారు చేసి వాటిని విక్రయించేందుకు ఎమ్మార్పీని నిర్ణయిస్తారు.ఆవస్తువు నాణ్యత, ముడి పదార్థాల విలువకు కొంతమేర లాభాన్ని జోడించి ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. అయితే సినిమా థియేటర్లలో నిర్ణయించే తీరు మాత్రం ఎవరికీ అంతుబట్టడం లేదు. ఉదాహరణకు ఆలుగడ్డ మైదాపిండి తదితర వస్తువులతో తయారు చేసిన సమేసాను సుమారు రూ.10నుండి 15 ఖర్చుతో తయారు చేస్తుంటారు. ఈ సమోసాలను ఏకంగా ఒక్కోదానికి రూ.50కి అమ్మడం ఎంతవరకు సమంజసం అని సాధారణ ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు.

**నామమాత్రపు దాడులు..** ప్రేక్షకులను నిలువునా దోపిడీ చేస్తున్నా.. నిలువరించే అధికారం తమకు లేదని తూనికలు కొలతల శాఖ చేతులెత్తేస్తుంది. అడ్డగోలుగా రేట్లను నిర్ణయించి అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకునే తూనికలు కొలతలశాఖ అధికారులు మాత్రం చిత్రంగా చూస్తున్నారు. ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయించినప్పుడు,లేదా కొలతల్లో వ్యత్యాసం ఉంటేనే తాము దాడులు చేయగలమని వారు అంటున్నారు. అప్పుడప్పుడు దాడులు నిర్వహించి జరిమానాలు విధించడం, నోటీసులు జారీ చేయడం తప్ప గట్టిచర్యలు తీసుకునే అధికారం తమకు లేదని తెలుపుతున్నారు.

## త్వరలో ఇంటింటికి తెలుగుదేశం

### టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



సమావేశంలో చర్చిస్తున్న కాసాని జ్ఞానేశ్వర్

ధర్నాచౌక్, జనవరి 31, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేద్దామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. పార్టీ పటిష్టత కోసం, క్షేత్రస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మంగళవారం టీడీపీ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబాతో కలసి ఆయన చర్చించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ త్వరలోనే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టి, తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పార్టీ సంస్థాగతంగా పటిష్టం కావటానికి బూతు కమిటీలు, మండల కమిటీలు, డివిజన్ కమిటీలు, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటుచేసుకోవాలని, అదే విధంగా పార్టీపై ఆసక్తి ఉన్న వారిని పార్టీలో చేర్చుకునేందుకు చర్యలు చేపడదామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఒక మంచి రాజకీయ పార్టీగా ప్రజల్లో గుర్తింపు ఉందని, తెలంగాణకు మేలు చేసింది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. ఆనాడు చంద్రబాబునాయుడు బిజినెస్ స్కూల్, హైటెక్‌సిటీ, స్పెషల్ ఎకనామిక్‌జోన్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివి ముందుచూపుతో చేపట్టటం వల్లనే నేడు హైదరాబాద్ నగరం అత్యంత ప్రతిష్టమైన నగరంగా నిలబడిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రచారి, జోగేందర్ సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్తు కార్యాలయం ముందు సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ధర్నా

చిక్కడపల్లి, జనవరి 31 ప్రభాతవార్త: వినియోగదారుల నుంచి అడ్వాన్స్‌డ్ కన్‌సంప్షన్(ఏసీడి) పేరుతో ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో అజామాబాద్‌లోని సీపీడీసీఎల్ అజామాబాద్ డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది.

## స్క్రాప్ గోదాం పేలుడు.. ఒకరు మృతి



అగ్నిప్రమాదం ఘటనపై స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తున్న పోలీసులు

జీడిమెట్ల, జనవరి 31 ప్రభాతవార్త: స్క్రాప్ గోదాంలో ప్రమాదవ శాత్తు అగ్నిప్రమాదం సంభవించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి సుభాష్‌నగర్ గంపల బస్తీలోని ఓ స్క్రాప్ గోదాంలో పని చేస్తున్న విజయ్(30) అనే కార్మికుడు కెమికల్ డబ్బా మూత తీస్తుండగా పెద్ద శబ్దంతో మంటలు చెలరేగడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు జీడిమెట్ల పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసి బాధితుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లో మృతి చెందాడు. విజయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని జీడిమెట్ల పోలీసులు తెలిపారు.

### రౌడీ షీటర్‌పై పిడి యాక్టు నమోదు



చార్మినార్,జనవరి 31 ప్రభాతవార్త : పలు కేసులతో సంబంధం ఉన్న రౌడీషీటర్ మహ్మద్ అర్బాజ్ అలియాస్ మహ్మద్ అంజాద్ (21)పై కాలాపత్తర్ పోలీసులు పీడీ యాక్టు నమోదు చేశారు. కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, అన్నారోరోడ్డు ప్రాంతానికి చెందిన మహ్మద్ అర్బాజ్ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన రౌడీషీటర్ మహ్మద్ అర్బాజ్‌పై ఫలక్‌నుమా, కాలాపత్తర్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయి.నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రౌడీషీటర్ అర్బాజ్‌పై పీడీ యాక్టు నమోదు చేసి చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## నిబంధనల ప్రకారమే పీహెచ్‌డీ కోర్సుల ప్రవేశానికి పరీక్షలు నిర్వహించాం : ఒయూ

తార్నాక, జనవరి 31 ప్రభాతవార్త: నిబంధనల ప్రకారమే పీహెచ్‌డీ కోర్సుల ప్రవేశానికి పరీక్షలు నిర్వహించామని ఒ.యూ అధికారులు బుధవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు ఇంటర్వ్యూ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని కొద్ది మంది అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు.యూజీసీ నిబంధనల ప్రకారమే నడుచుకుంటామని, ఇక ఏటా పిహెచ్‌డీ ప్రవేశపరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సీట్ల పెంపు సాధ్యం కాదన్నారు.నిబంధనల ప్రకారం ఆయా విభాగాల వారీగా నోటిఫికేషన్ ప్రకారమే ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించారు. కొద్ది మందికి రిజర్వేషన్లలో నష్టం జరుగుతుందని అయితే కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కేటగిరి1లో యూజీసీ నెట్, జేఆర్ఎఫ్ ఉన్న వారికి ప్రవేశాలు కల్పిస్తున్నామని కేటగిరి2 కింద నిబంధనల ప్రకారం అర్హత పరీక్ష నిర్వహించామన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం 50శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే ఉత్తీర్ణులైనట్లు అంతకన్నా తగ్గించటం కుదరదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈ డబ్ల్యూఎస్ కేటగిరిల వారికి 5శాతం అర్హత మార్కుల్లో మినహాయింపు ఇచ్చామన్నారు. ప్రస్తుతం అర్హత సాధించని విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరానికి విడుదలయ్యే ప్రవేశపరీక్షకు సిద్ధం కావాలని సూచించారు.

## నాలాలో పడి కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

కంటోన్మెంట్, జనవరి 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డులో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి నాలా క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ నాలాలో పడి మృతి చెందిన ససంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ యుగంధర్‌లు తెలిపిన వివరాల ప్రకారం మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన ఎం.జయమ్మ కుమారుడు ఎల్లేశ్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుంచి కంటోన్మెంట్ బోర్డులో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మంగళవారం విధి నిర్వాహనలో భాగంగా బోయిన్‌పల్లి చిన్నతోకట్ట నాలా వద్ద విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తూనాలాలో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులు, మాజీ బోర్డు సభ్యులు జంపనప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, భానుక మల్లికార్జున్, పాండు యాదవ్, కార్మిక నేత నర్సింహ్మలు ఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించారు. ఈ కేసును బోయిన్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మెట్టుగూడ డివిజన్‌లో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, కార్పోరేటర్ రాసూరి సునిత

మెట్టుగూడ, జనవరి 31 ప్రభాతవార్త: మెట్టుగూడ డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో మంగళవారం శాదిముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, స్థానిక కార్పోరేటర్ రాసూరి సునితతో కలిసి పంపిణీ చేశారు. విజయపురికాలనీ, గోవిందాపూర్, అలుగడ్డ బావి, చింత బావి తదితర ప్రాంతాల్లో వారు చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అభివృ ద్ధి పనుల్లో అగ్రస్థానంలో నిలుపుతామని చెప్పారు. డివిజన్‌లోని విజయపురి కాలనీలో రూ. 30లక్షలు, రహదారుల పునర్ని ర్మాణానికి రూ. కోటి నిధులను మంజూరే చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలపువురి లబ్దిదారుల ఇళ్లవద్దకే వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు కిషోర్‌గౌడ్, రామేశ్వర్ గౌడ్, వంజరి సతీష్, గుండ వేణి రాజేష్‌గౌడ్ పెద్దన్న,స్మీతా కోటేష్ గౌడ్, వనజ, డా.గంగాధర్, రాజేశ్, సతీష్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

### 36గోల్డ్, 3.సిల్వర్,1.బ్రౌంజ్ మెడళ్లు కైవసం



సెకండ్ నేషనల్ లెవల్ కుంగ్‌ఫూ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్-2023 విజేతలను అభినందించిన షాడోస్ కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ పి.మురళీకృష్ణంరాజు

నార్సింగి, జనవరి 31 ప్రభాతవార్త : కరాటే విద్యను క్రమం తప్పకుండా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని షాడోస్ కుంగ్ ఫూ కరాటే అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ పి.మురళీకృష్ణంరాజు పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో సెకండ్ నేషనల్ లెవల్ కుంగ్‌ఫూ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్-2023 విజేతలకు మెడళ్లు అందజేసి అభినందించారు. హైదరాబాద్‌లోని జీడిమెట్లలో సుమన్ షోటోకాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో ఈ చాంపియన్‌షిప్ టోర్నమెంట్ జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో బాలికలు, యువతులు, మహిళలకు కరాటే విద్య ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఆయుధం లేకుండా కాళ్ల, చేతులను ఆయుధాలుగా మలుచుకొని శత్రువులను మట్టి కరిపించవచ్చని, తప్పించుకోవచ్చని వివరించారు. నిత్యం కరాటే విద్యను అభ్యసిస్తే ఆరోగ్యంతో పాటు చురుకుదనం పెరుగుతుందన్నారు. కరాటేలో చురుగ్గా ఉన్న వారు చదువుల్లో కూడా చురుగ్గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ కె.రవి, షాడోక్ కుంగ్ ఫూ కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కిషోర్ కుమార్, సలహాదారులు ఎ.నర్సిహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు మహ్మద్ సలీమ్ పాషా, కార్యదర్శులు కొర్ర రాము, సి.నాగ రాజు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కొత్త రూపు సంతరించుకుంటున్న కూడళ్లు

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త : మహానగరంలోని జంక్షన్లు కొత్త రూపును సంతరించుకుంటున్నాయి.సైబర్‌టవర్స్, శిల్పారామం జంక్షన్లలో సరికొత్త అందాలను పరిచయం చేశారు. గొడుగు అకారంలో షెల్టర్,అర్బన్ సీటింగ్, పాదచారులు సేద తీరేలా విభిన్న ఆకృతులు కొలువుదీరగా..సెల్ఫీ పాయింట్లుగా మంచి ఆదరణ లభిస్తున్నది. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండడంతో మరికొన్ని కూడళ్లలో కొత్తందాలను సమకూర్చనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

### ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

ఎల్.బి.నగర్, జనవరి 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని డిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఏఐసీసీ ఇంప్లిమెంటేషన్ కమిటీ తెలంగాణ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. కొత్తపేటలోని పండ్ల మార్కెట్లో నూతనంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని ప్రజలను మోసం చేసిందంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి నిర్మించే స్థలాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్లతో సచివాలయం నిర్మించుకున్న ముఖ్యమంత్రికి ప్రజల ఆరోగ్యం కోసం ఆసుపత్రులు నిర్మించాలన్న ధ్యాస లేదని ప్రశ్నించారు. పండ్ల

## నాయకుల కోసం.. సామాన్యులను ఇబ్బంది పెట్టొద్దు

### సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు సింగర్ శ్రీరామచంద్ర రిక్వెస్ట్

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: ఓ రాజకీయ నాయకుడి వల్ల తనఫ్లైట్ మిస్సయిందంటూ సింగర్ శ్రీరామచంద్ర అసహనం వ్యక్తం చేశాడు. పొలిటీషియన్ల ఇలా చేయడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు రిక్వెస్ట్ చేస్తూ ఓవీడియో తన ట్విట్టర్లో పోస్ట్ చేశాడు. మంత్రి కెటిఆర్‌ను ట్యాగ్ చేశాడు. ఇప్పుడు ఆవీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. "ఓఈవెంట్ కోసం నేను గోవా వెళ్లాలి. కానీఫ్లైట్ మిస్ అయ్యింది. ఎయిర్‌పోర్టుకు వచ్చేదారిలో పివి నర్సింహ్మారావు ఫ్లైఓవర్‌ను బ్లాక్ చేశారు. ఒక పొలిటిషియన్ కోసం రోడ్డు బ్లాక్ చేశారు. దాంతో పబ్లిక్ ఫ్లైఓవర్ కింది నుంచి పోవాల్సి వచ్చింది. ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో అరగంట ఆలస్యం అయ్యింది. నేనుగోవా వెళ్లాల్సిన ఫ్లైట్ మిస్సయ్యింది. నాతోపాటు మరో 15మంది కూడా గోవా ఫ్లైట్ మిస్సయ్యారు. సిఎం కెసిఆర్, కెటిఆర్ నా విన్నపం ఏంటంటే ? రాజకీయ నాయకుల కోసం మాలాంటి సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. వీటి గురించి ఆలోచించాలి. "అంటూ వీడియో పోస్ట్ చేశారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్



క్రీడా మైదానాన్ని ప్రారంభిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

చాంద్రాయణగుట్ట, జనవరి 31, ప్రభాతవార్త : నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు. ఇటీవల పాత బస్తీ అలియాబాద్ శారదా విద్యాలయంలో ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని ఆయన తెలంగాణ రాష్ట్ర యువజన వ్యవహారాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాతో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రికెట్‌ను ఆడారు. ఈ సందర్భంగా సిపి సి.వి.ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. పాఠశాలలో చేస్తున్న విద్యా బోధన చేయడంతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. పాతబస్తీలో 100 సంవత్సరాలుగా వేల మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్న శారదా విద్యాలయం ట్రస్టీ సిథోకెమ్ ల్యాబ్స్ చైర్మన్ జయంత్ ఠాగూర్, శారదా విద్యాలయం సెక్రటరీ రామ్ మాదిరెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ భారత క్రికెట్ జట్టు క్రికెటర్ వెంటకపతి రాజు, ఏంజెల్ ఇన్వెస్టర్ మైనేని, కరెస్పాండెంట్ అంగారా పాల్గొన్నారు.

## వైభవంగా కాళీమాత మందిరం ప్రతిష్టాపన మహోత్సవాలు



కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి మహమూద్ అలీ,తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్

చార్మినార్, జనవరి 31 ప్రభాతవార్త : హైదరాబాద్ బెంగాలీ స్వర్ణ శిల్పి వివేకానంద శ్రీ కాళీ మాత మందిరం వ ూ డ ౕ వ ప్ర తి ష్టా ప న మ ం హో త్స వాలను అత్యంత వైభవంగా జరిగాయి. నరకూడ్‌లో శ్రీ కాళీమాత మందిరాన్ని కలకత్తాలోని శ్రీ దక్షిణేశ్వర కాళీమాత మందిరం తరహాలో నిర్మించారు.నరకూడ్‌లోని శ్రీ కాళీమాత మందిరంలో ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన మందిరం మూడవ సంవత్సరం ప్రతిష్టాపన మహోత్సవాలు సోమవారం రాత్రితో ముగిసాయి.మహోత్సవాల ముగింపు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిరం కమిటి ప్రతినిధి బరుణ రానాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సి)ని అమలు చేయాలి

### డెమోక్రటిక్ సంఘ, సోషలిస్ట్ పార్టీ (ఇండియా) ఆధ్వర్యంలో నిరసన దీక్ష




నిరసన తెలుపుతున్న డెమోక్రటిక్ సంఘ, సోషలిస్ట్ పార్టీ నాయకులు

ధర్నాచౌక్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సి)ని తక్షణమే అమలుచేయాలని ఉద్యమకారుడు, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సందీప్ పాండే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో డెమోక్రటిక్ సంఘ మరియు సోషలిస్ట్ పార్టీ (ఇండియా) ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేసించి సందీప్ పాండే మాట్లాడుతూ వందశాతం సాధించిన ప్రతి దేశం సాధారణ పాఠశాల విధానాన్ని అమలుచేస్తోందని తెలిపారు. భారతదేశంలో కూడా దీనిని అమలుచేయాల్సిన అవసరం ఉందని, దీనికోసం విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ని ముందుగా అమలుచేయాలని అన్నారు. డెమోక్రటిక్ సంఘ అధ్యక్షులు సన్యాసి బ్రమ్మాచారి చైతన్య మాట్లాడుతూ భారతదేశంలో పిల్లలు నాణ్యమైన విద్యను పొందాలంటే అది వారి సామాజిక స్థితి లేదా కుటుంబ ఆదాయంపై ఆధారపడి ఉండటం విచారకరమని అన్నారు. విద్యాహక్కులోని 12(1)(సి) ప్రతి బిడ్డకు సమాన అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. అందరికీ సమ్మిళిత ప్రాథమిక విద్యను అందించటం ద్వారా మాత్రమే సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు సాధించగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ సంఘ మరియు సోషలిస్ట్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అభివృద్ధి చెందుతుండటం గొప్ప పరిణామం

### సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న గౌతమ్‌రావు తదితరులు

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: సమాజంలో మహిళలు రోజురోజుకు అభి వృద్ధి చెందుతుండటం గొప్ప పరిణామం అని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. ఈమేరకు మంగళవారం బిజెపి నగర కార్యాలయంలో ఏర్పాటు సికింద్రాబాద్ పార్లమెంట్ మహిళా మోర్చా సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి జెండా ఎగరాలంటే మహిళా మోర్చా అన్ని స్థాయిల్లో పటిష్టం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని ,ఆదిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని గౌతమ్‌రావు సూచించారు. ఈసమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి , కార్పొరేటర్లు మహాలక్ష్మీ, రామన్‌గౌడ్, ఉమా రమేష్‌యాదవ్, సుప్రియా గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జ్యోతి, నీరజా, కళావతి, రమ్యా,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నా చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలి


ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యమకారుడు గుమ్మడి మధుసూధన్‌రాజు

పేట్‌బషీరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డకు చెందిన నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెన్నెలగడ్డ ఎన్నా చెరువును మీని ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని వినతి పత్రం అందజేశారు. ఎన్నా చెరువు చుట్టు పక్కల కాలనీల మురుగు నీరు, చెత్తా చెదారం చెరువులో కలుస్తున్నాయని, గుర్రపు డెక్క ఎక్కువగా పెరిగిందని వాటిని తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రాని స్వీకరించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి ఎన్నా చెరువును సుందరీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెన్నెలగడ్డ నాయ కులు, తెలంగాణ ఉద్యమకారులు గుమ్మడి మధుసూధన్‌రాజు, నరేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుండి రవీంద్రభారతిలో హరికథా మహోత్సవాలు

రవీంద్రభారతి, జనవరి 31 ప్రభాతవార్త : రవీంద్రభారతి ప్రాంగణంలోని ఘంటసాల కళావేదికలో ఫిబ్రవరి 1 బుధవారం నుండి 7వ తేదీ మంగళవారం వరకు వారంరోజులపాటు ప్రతీరోజూ రాత్రి 6గంటల నుండి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో నిర్వహించనున్నారు. ఈ హరికథా మహోత్సవ వారోత్సవాలను ఫిబ్రవరి 1న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభిస్తారని, మొదటిరోజు కేంద్రసంగీతనాటక అకాడమీ పురస్కారం ప్రకటించిన ప్రముఖ హరికథా భాగవతారిణి డి.ఉమామహేశ్వరికి సత్కారం, అనంతరం 7గంటలకు ఎస్.చిరంజీవాచార్యులు భాగవతార్–నిజామాబాద్‌చే సీతారామకళ్యాణం హరికథాగానం; 2గురువారం ఆర్.రేఖ భాగవతారిణి శేర్‌లింగంపల్లిచే పార్వతీ కళ్యాణం; 3న గరిమెళ్ళ సత్యవతి భాగవతారిణి మదనపల్లిచే విరాటపర్వం; 4న మడమల రాంబాబు భాగవతార్ మచిలీపట్నంచే శ్రీకృష్ణ రాయబారం; 5న కె.శారద భాగవతారిణి తాడేపల్లిగూడెంచే భక్తప్రహ్లాద; 6న వావిలాల నాగరాణి భాగవతారిణి జగిత్యాలచే భక్త మార్కండేయ; చివరిరోజు 7 మంగళవారం ముగింపుసభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి, సన్మానకర్తగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొని 71వ జన్మదినోత్సవం జరుపుకోబోతున్న డా. కె.వి.రమణచారికి ఘనసన్మానం, డి.లక్ష్మీమహేష్ భాగవతారిణి కర్నూల్‌చే శ్రీనివాస కళ్యాణం హరికథాగానం కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించనున్నారు. అధికసంఖ్యలో హరికథా ప్రేమికులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆయా హరికథలను ఆలకించి, ఆస్వాదించి విజయవంతం చేయగలరు.

## తెలంగాణ రాష్ట్ర గోపాల మిత్ర సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



చిక్కడపల్లి, జనవరి 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర గోపాల మిత్ర సంఘం(బిఆర్‌టియు అనుబంధం) రాష్ట్ర కమిటీ ఏర్పాటైంది. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని భారతీయ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని బిఆర్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ సమక్షంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా బందయ్య, కోశాధికారిగా గంప శివకుమార్, ఉపాధ్యక్షులుగా బొల్లేపల్లి శ్రీనివాస్, ముజీబ్, రాఘవేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కావటి యాదగిరి ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, వికారాబాద్ బిఆర్‌టియు అధ్యక్షుడు టైగర్ కృష్ణ, గోపాలకృష్ణ, రాష్ట్ర నేతలు శ్రీకాంత్, ఎస్.రామస్వామి ఉన్నారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ ఆధీనంలో పనిచేస్తున్న పశుగణాభివృద్ధి విభాగంలో పనిచేస్తున్న 1300 మంది ఉద్యోగులకు గతంలో కేవలం రూ.8500 వేతనం ఉండేదని, ప్రస్తుతం 30శాతం వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల సిఎం కెసిఆర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్‌రావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## రాఘవేంద్రనగర్ కాలనీ ఫేజ్-2 నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన కాలనీ సంఘం నూతన కార్యవర్గం

సరూర్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ రాఘవేంద్రనగర్ కాలనీ అసోసియేషన్ ఫేజ్–2 సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా శ్రీపతి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.శేఖర్‌రెడ్డి, ఎ.రాము, సంయుక్త కార్యదర్శిగా ఓ.కృష్ణయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎ.అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఎస్.జంగారెడ్డి, బి.కిరణ్‌కుమార్, వెంకటాచారి, కె.బాలరాజ్‌లు ఎన్నికయ్యారు.

## గుజరాత్ అల్లర్లపై రూపొందించిన బీబీసీ డాక్యుమెంటరీ నిషేధాన్ని ఎత్తివేయాలి

### ఒయూ టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ రమేష్

తార్నాక, జనవరి 31 ప్రభాతవార్త: గుజరాత్ అల్లర్లపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ కేంద్రప్రభుత్వం వధించిన నిషేదాన్ని వెంటనే ఎత్తివేయాలని ఒ.యూ టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దమ్మరమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆర్ట్స్ కాలేజ్ సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దమ్మ రమేష్ మాట్లాడుతూ ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్‌తో పాటు,ఒ.యూలోని వివిధ హాస్టళ్ల వద్ద బుధవారం సాయంత్రం 6గంటలకు బీబీసీ డాక్యూమెంటరీని ప్రదర్శిస్తామని చెప్పారు. గుజరాత్ అల్లర్లపై బీబీసీ రూపొందించిన ది మోది క్వశ్చన్ అనే డాక్యూమెంటరీపై విధించిన నిషేదాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు జీడి అనిల్, రాజేష్ నాయక్, కునపురం శశిపాల్, రమేష్ గౌడ్, మధు గౌడ్, అనిల్, రాజు, నాగరాజు, రామ క్రిష్ణతదితరు పాల్గొన్నారు.

## పాఠశాల యధావిధిగా కొనసాగుతుంది


నాయకులతో మాట్లాడుతున్న చైర్మన్ వాసుదేవరెడ్డి, ఎండి శైలజ

మలక్‌పేట, జనవరి 31 ప్రభాతవార్త: మలక్‌పేట ప్రభుత్వ బదిలీల పాఠశాలపై వస్తున్న యధావిధిగా కొనసాగుతుందని వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజాలు తెలిపారు. ఆస్మాన్‌ఘాట్‌లో ఉన్న బధిరుల పాఠశాల హాస్టల్ను వికలాంగుల సంక్షేమ భవన్లో నూతనంగా నిర్మించనున్న భవనంలోకి వస్తున్నడం వల్ల ఇక్కడ ఉన్న బదిరుల పాఠశాల మూత పడిపోతుందని ఇక్కడ నూతన నిర్మాణాలు చేపట్టవద్దని పలు మధిర సంఘాల నాయకులు వికలాంగుల సంక్షేమ భవన్ వద్ద ఆందోళన చేపట్టడంతో వారిని కార్యాలయానికి ఆహ్వానించి మాట్లాడారు. హెలెన్ కిల్లర్ జయంతి సందర్భంగా సంక్షేమ భవన్లోని పార్కులో ఆరు అడుగుల హెలెన్ కిల్లర్ కాన్సే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## లైబ్రరీ వద్ద దర్గాలో అగ్ని ప్రమాదం

ఖైరతాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలోని లైబ్రరీ సమీపాన ఉన్నటువంటి దర్గాలోపల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు, దర్గా నిర్వాహకులు కూడా షాట్ సర్క్యూట్‌తో లోపల ఉన్న చెట్లు కాలిపోయాయని చెబుతున్నారు. అర్థరాత్రి అనంతరం ఒక్కసారిగా దర్గా లోపల మంటలు రావడం పట్ల కొందరు స్థానిక కార్పొరేటర్ పి.విజయారెడ్డి, వీణవాణి, రాజ్‌కుమార్‌లకు నిర్వాహకుడు రమేష్‌లకు సమా చారాన్ని అందించారు. వెంటనే అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటు అధికం కాకుండా పక్క వారికి నష్టం కలుగ కుండా మంటలను ఆర్పివేయడం జరిగింది. దర్గా ప్రాంగణం లో ఉన్న కొన్ని చెట్లను తొలగించి వేశారు.

## రాఘవేంద్రనగర్‌లో మంచి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

### కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్


స్థానికులతో మాట్లాడుతున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జనవరి 31 ప్రభాతవార్త: నాచారం రాఘవేంద్రనగర్‌లో మంచినీటి లో ప్రెషన్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్పోరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో వారు మంగళవారం జలమండలి డిజీఎం సతీష్, మేనేజర్ సందీప్ తధితరులతో కలిసి రాఘవేంద్రనగర్‌లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, విఠల్ యాదదవ్, ఇస్మాయిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: శ్రీగణేష్


7వ వార్డు తిరుమలగిరిలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో నివాసం ఉంటున్న మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి పథకం కింద అభివృద్ధి చెంది మరి కొందరికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్‌తెలిపారు. మంగళవారం 7వ వార్డు సెంట్రల్ బ్యార్టీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికి తన సొంత నిధులతో ఉచితంగా కుట్టు మిష్లను అందజేస్తామన్నారు. అనంతరం నాగదేవత ఆలయంలో పూజలు నిర్వహించారు.

## కుంగ్‌ఫూ-కరాటే పోటీల్లో ప్రతిభ

జీడిమెట్ల, జనవరి31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సూరారంలో నిర్వహించిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ–కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ విద్యార్థులు మంగళవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోల్డ్‌మెడల్స్ సాధించిన పవన్‌సాయి, శ్రీలక్ష్మీ, సిల్వర్ మెడల్ సాధించిన రామ్‌చరణ్‌లను ఎమ్మెల్సీ అభినందించారు. ఈకార్యక్రమంలో మాస్టర్ రాము ఉన్నారు.

## పాదయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్



పురానాపూల్, జనవరి 31 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పర్కిరించేందుకుగాను తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. మంగళవారం ఆయన అధికారులు, మజ్లీస్ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని పలు బస్తీలల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో కుల,మతాలకు అతీతకంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజలు కూడా తమ వీధులల్లో చెత్తా చెదారాన్ని వేయవద్దన్నారు.చెత్తాను డబ్బాలల్లో వేసి చెత్తారిక్షాలలో వేయాలన్నారు.చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ వేస్తే జిహెచ్ఎంసి అధికారులు జరిమానాలు వేస్తారని హెచ్చరించారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఏరియాలో సమస్యలు పరిష్కరిస్తా


2వ వార్డు సిల్వర్ కంపౌండ్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ

కంటోన్మెంట్, జనవరి 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 2వ వార్డు సిల్వర్ కంపౌండ్ డబుల్‌బెడ్‌రూమ్ ఏరియాలో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం బిజెపి బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి 2 సంవత్సరాలు కావస్తున్నా మంచినీటి సమస్య పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి 2వ వార్డు అధ్యక్షుడు మాదారపు అశోక్, నాయకులు స్వామి, రాజు, ఇర్ఫాన్, జగన్, అంజనేయులు, రవి, వై.మల్లేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉండేలా చూస్తా : మంత్రి తలసాని


రాంగోపాల్‌పేట డివిజన్ లో విడిసిసి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని

బేగంపేట జనవరి 31,ప్రభాతవార్త : సనత్‌నగర్ లోని ప్రతి డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉండేలా చూస్తానని పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం రాంగోపాల్‌పేట డివిజన్ లో పర్యటించి పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ముందుగా కాలనీలో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెల్సుకున్నారు.జీరా లోని వతన్ హోటల్ వద్ద రూ 12.89లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు,హైదర్ బస్తీలోని మహావీర్ కాంప్లెక్సు వద్ద రూ 27.83లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు నిర్మాణ పనులను రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పక్కనే ఉన్న పార్కులో అధికారులతో కలిసి పర్యటించి పార్క్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మించాలని,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా మొక్కలను నాటడం వంటి పనులు చేపట్టి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి కాలనీ ప్రజలకు వినియోగం లోకి తీసుకు రావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పార్కులోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం పునర్నిర్మాణం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్,డిసి ముకుందరెడ్డి,ఈఈ సుదర్శన్,వాటర్‌వర్క్స్ జీఎం రమణారెడ్డి,హార్టికల్చర్ అధికారి రాఘవేందర్,శానిటేషన్ డీఈ శ్రీనివాస్,నాయకులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,బస్తీ వాసులు చంద్రశేఖర్, రామకృష్ణ,నర్సింగరావు,అభిషేక్,శ్రీను తదితరులు ఉన్నారు.

## రసవత్తరం నవరసభరితం భగవదజ్జుకం వినోదాత్మక నాటకం


జ్యోతిప్రకాసనంచేసి నాటకప్రదర్శనను ప్రారంభిస్తున్న మామిడిహరికృష్ణ, కిషన్‌గౌడ్

రవీంద్రభారతి, జనవరి 31 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ థియేటర్ అండ్ మీడియా రిపర్టరీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఏడవ శతాబ్దానికి చెందిన బోధాయనుడు సంస్కృతంలో రచించిన ఫర్స్ నాటకశాస్త్రములో దశరూపకంలోని ఒక సంస్కృత ప్రహసనం భగవదజ్జుకం వినోదాత్మక నాటకం రసవత్తరం, నవరసభరితంగా ప్రదర్శింపబడింది. రెండు ఆత్మల పరస్పర మార్పిడి ప్రధాన ఇతివృత్తంగా రమేష్ కిషన్‌గౌడ్ ఆంగ్లంలోకి అనువాదం చేసి సంస్థ సీజన్ 4కిడ్స్ డ్రామా యాక్టింగ్ వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా సంస్థలో శిక్షణపొందిన చిన్నారులచే తొలిప్రదర్శనతోనే అద్భుతంగా ప్రేక్షకులను కట్టివేసి రంజింపజేశారు. ఈ నాటకంలో చిన్నారి కళాకారులు గౌతంకృష్ణ, శాన్వి, శ్రీనికా, షణ్ముఖ్, శ్రీకర్, రంగసుహాస్, క్రిష్వర్, ద్యుమన్‌చంద్ర తమతమ పాత్రలను అద్భుతంగా పోషించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ నాటకాన్ని తిలకించి శిక్షణపొందిన చిన్నారుల నటనా కౌశలాన్ని కొనియాడుతూ వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, కిడ్స్‌డ్రామా 4సీజన్లను విజయవంతంగా పూర్తిచేసిన డైరెక్టర్, గురువు రమేష్‌కిషన్ గౌడ్‌ను ఎంతగానో అభినందించారు.

## 6న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ భారీ ధర్నా

సైఫాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: అంగన్‌వాడీ టీచర్స్, మీని టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6వ తేదీన ఇందిరాపార్కు ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) తెలిపింది. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు కనీసం వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఐసిడిఎస్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను అంగన్‌వాడీ టీచర్లచే భర్తీ చేయాలని, ప్రతి ఏడాది సూపర్‌వైజర్స్ పోస్టులకు పరీక్షలు నిర్వహించాలని, టీచర్స్, హెల్పర్స్‌కు చెల్లించాల్సిన టిఎ, డిఎ బకాయిలను చెల్లించాలని, బీమా, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు నందూరి కరుణ్‌కుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6వ తేదీన నిర్వహించే ధర్నాకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు.

## ప్రభుత్వ భూమి కబ్జాలను ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తారా?:

### రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రీతమ్


ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ప్రీతమ్

నరూర్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పాలనలో భూకబ్జాలపై ప్రశ్నిస్తే దాడులు జరుగుతున్నా యనీ దీనిని కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదనీ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాట తీస్తామని టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగారిగారి ప్రీతమ్ హెచ్చరించారు. హైదరాబాద్ నగర శివార్లలోని బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ భూమి కబ్జాను ప్రశ్నించినందుకు స్థానిక కాంగ్రెస్ సీనియర్ దళిత నాయకుడు గట్టు బాలకృష్ణను బిఆర్ఎస్ ప్రోద్బలంతో అనుచరులు చంపుతానని బాహాటంగా బెదిరించిన వైనంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డితో కలిసి బడంగ్‌పేట్‌కు వచ్చి బాధితుడు గట్టు బాలకృష్ణను పరామర్శించి కబ్జాకు గురవుతున్న స్థానిక ప్రభుత్వ భూమిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, సీనియర్ నాయకుడు బాల్‌నింగని జంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకూర్ల రవికాంత్‌గౌడ్, పుట్టగళ్ళ జగన్, అమృత నాయుడు, నల్లెంకి ధనరాజ్, విజయ్‌కుమార్, రంజిత్, రాజ్‌కుమార్, శ్రీరాములు, ఉమేష్, రాజ్ కుమార్, అఫ్జల్, వరుణ్, దీక్షిత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా..


ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న జి.జి.వై.ఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్,జనవరి 31ప్రభాతవార్త: పేద విద్యార్థులకు ఉచిత విద్యను నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ముందుకు వెళ్తుందని గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు,గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. భగవాన్ దాస్‌బాడలో నాల్గవ విడత దళిత వాడలో బస యాత్రను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా,లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ బసయాత్రలో తమ ఫౌండేషన్ ద్వారా చదుకునే స్థోమత లేని పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన ధ్యేయంగా ముందు వెళ్లున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల 40వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో భగవాన్ బడా బస్తీ అధ్యక్షులు రాజు ముదిరాజ్,లక్ష్మన్,డి.మల్లికార్జున్,జి.వెంకటేష్, రాకేష్, జైశంకర్, సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవిమాదిగ,ఎస్.కె.శ్రీనివాస్ మాదిగ, అనిల్‌కు మార్, నాయక్, పలువురు బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఆర్టీసి అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి : శ్రీనివాస్ రావ్


కంటోన్మెంట్ డిపోలో పదవీ విరమణ చేసిన టీఐ-3 చారిని సన్మానిస్తున్న ఆర్టీసి అధికారులు

అడ్డగుట్ట, జనవరి 31 ప్రభాతవార్త: ఆర్టీసిలో 30 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన టీఐ–3 వి.పి.చారిని స్ఫూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులు పనిచేయాలని కంటోన్మెంట్ డిపో అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్)శ్రీనివాస్ రావ్, సిఐ యాకుబ్‌రాజ్‌లు తెలిపారు. కంటోన్మెంట్ డిపోలో టీఐ–3గా పనిచేసిన వి.పి.చారి మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ డిపోకు చెందిన ఉద్యోగులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నర్సింహ్మా, సుందర్, ముత్యాలు, మల్లయ్య, ప్రభాకర్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## మోండా డివిజన్‌లో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : కొంతం దీపిక

కంటోన్మెంట్,జనవరి 31 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని మంగళవారం మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమరి ్పంచి మోండా డివిజన్‌లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని జెడ్‌సీకి వినతిపత్రం సమర్పించారు.

## ఘనంగా తెలంగాణ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, జనవరి 31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సూరారం మల్లారెడ్డి మెడికల్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవానికి మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పారామెడిక్స్ పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం


అమ్మవారి ఆలయం వద్ద స్థానికులతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జనవరి 31 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి గాలిపోచమ్మ బస్తీలో వైభవంగా నిర్వహించిన శ్రీరేణుక ఎల్లమ్మతల్లి కళ్యాణమహోత్సవానికి మంగళవాం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ అమ్మవారి కరుణ, కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నానన్నారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపి నాయకులు, బస్తీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## తారకరత్న త్వరగా కోలుకోవాలి


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 31, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నేత నందమూరి తారకరత్న అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మూసాపేటకు చెందిన టిడిపి పార్టీ నాయకులు ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో మూసాపేటలోని చిత్తారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తారకరత్న త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలని ఆయన రామకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజగిరి పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉప్పు రామకృష్ణ, శరత్‌గౌడ్, కొత్తపల్లి రాములుగౌడ్, మధు, భిక్షపతి గౌడ్, నగేష్, భాస్కర్, క్రాంతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

